# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 22 మార్చి, 2024 | పేజీలు : 06


## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన ప్రకాష్ రెడ్డి

**ప్రజాపక్షం/భూపాలపల్లి టౌన్ :** హైదరాబాద్ లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రకటించినందుకు అయిత ప్రకాష్ రెడ్డి మర్యాదగా పూర్వకంగా కలిసి సీఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.



## ఏప్రిల్,మే మాసాల్లో వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి




**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** రానున్న ఏప్రిల్ ,మే నెలలలో జిల్లాలో తాగునీటి ఎద్దడి రాకుండా అన్ని రకాల చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. గురువారం కలెక్టరేట్లో ఆర్డబ్ల్యూ ఎస్ మిషన్ భగీరథ పంచాయతీరాజ్ ,గ్రామీణ అభివృద్ధి శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. వృద్ధులు పిల్లలు ఎండలు ఎక్కువగా ఉన్నదున పగటి సమయాలలో బయటకు రావద్దన్నారు. వేసవి ముగిసే వరకు వారిని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నికల కోడు ఏప్రిల్,మే మాసాల్లో **వేసవి యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలి**

ఉల్లంఘనలకు పాల్పడకుండా ప్రజల కొరకు చలివేద్రాలను ఏర్పాటు చేయాలన్నారు బస్టాప్‌లలో సన్ షెడ్ టీన్ షెడ్ వంటివి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. పార్లమెంట్ ఎన్నికల కోడు ఉల్లంఘనలకు పాల్పండకుండా ప్రజల కొరకు చలివేంద్రియాలు ఏర్పాటు చేయాలన్నారు.గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి ఉపాధికూలీలకు వడదెబ్బ తగల కుండా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి కాలంలో మూగజీవాలకు త్రాగునీరు సౌకర్యాం ఏర్పాటు చేయాలన్నారు. హరితహారంలో నాటిన మొక్కలకు షెడ్లను ఏర్పాటుచేయాలన్నారు. గ్రామాలు ,అడవులలో చెట్లను నరికి నిప్పు పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. ఐకెపి పిఎసిఎస్ ల ద్వారా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో పని చేసే కూలీలకు టెంటు, త్రాగునీరు. సౌకర్యాలు కల్పించాలన్నారు. అడవులలో చెట్లను నరికి నిప్పు పెట్టే వారిని కఠినచర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ (ఎల్.బి) ఎస్ఈ మిషన్ భగీరథ్ రఘువీర్ జడ్పీ సీఈఓ జానకీరెడ్డి ,డిఆర్డిఓ జ్యోతి డిపిఓ సాయిబాబా మిషన్ భగీరథ్ అదికారులు మున్సిపల్ కమీసనర్లు ఎంపిఓలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్‌టి బృందాల పనితీరును పరిశీలించిన కలెక్టర్



**ప్రజాపక్షం/పాపన్నపేట:** ఎన్నికల నియమావళి లో భాగంగా ఏర్పాటుచేసిన ఎస్ఎస్‌టి టీం ల పనితీరుతో పాటు పోలీస్ చెకు పోస్టులను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డిఓ రమాదేవితో కలిసి ఆయన పరిశీలించారు. మండల పరిధిలోని నార్సింగ్ శివార్ లో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎస్‌టి టీమ్ కు పలు సూచనలు సలహాలు అందించారు. పలు రికార్డులు పరిశీలించారు. ప్రతి వాహనాన్ని కచ్చితంగా తనిఖీ చేయాలని అన్నారు. చెక్ పోస్టు ల వద్ద సి సి కెమెరాలు 24 గంటలు పనిచేయాలని అదేశింశించారు. ప్రత్యేక నిఘా కోసం ఏర్పాటు చేసిన టీంలు మెరుగైన పనితీరును కనబర్చిలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు..

## విషప్రయోగంతో పాడిగేదెలు మృతి



**ప్రజాపక్షం/అక్కన్నపేట:** గుర్తుతెలియని వ్యక్తులు విషప్రయోగం చేయడంతో రెండు పాడిగేదెలు మృతిచెందిన సంఘటన సిద్దిపేట జిల్లా అక్కన్నపేటలో గురువారం చోటుచేసుకుంది.మండల కేంద్రానికి చెందిన రైతు మట్టెల కనుకయ్య తన పశువుల కొట్టంలో పాడిగేదెలకు కుడితి పెట్టాడు.అక్కడ కుడితి తాగిన రెండు పాడిగేదెలు మృతిచెందాయి.ఇది గమనించిన పాడిరైతు కనుకయ్య ఈ విషయమై మండల పశువైద్యాధికారి విజయ్ భార్గవ్‌కి సమాచారం అందించారు.అక్కడికి చేరుకున్న పశువైద్యాధికారి తన సిబ్బంది యాకుబ్అలీతో కలిసి మృతి చెందిన పాడి పశువులకు సంబంధించిన నమూనాలను సేకరించి హైదరాబాద్‌లోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.అనంతరం వాటి కలేబరాలను ఖననం చేసినట్లు తెలిపారు.గుర్తుతెలియని వ్యక్తులు విషప్రయోగం చేశారని పేర్కొంటూ బాధితుడు మట్టెల కనుకయ్య స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తాండ్ర వివేక్ తెలిపారు.విషయం తెలుసుకున్న తాజా మాజీ సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి,సింగిల్‌విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య కన్నీటిపర్యంతమవుతున్న బాధిత రైతు కనుకయ్యను ఓదార్చారు. పాడిరైతు కనుకయ్యకు జరిగిన నష్టాన్ని మంత్రి పొన్నం దృష్టికి తీసుకెళ్ళి ఆదుకుంటామని భరోసానిచ్చారు.వీరి వెంట గుడాటిపల్లి తాజా మాజీ సర్పంచ్ బద్దం రాజిరెడ్డి,స్థానిక మాజీ సర్పంచ్ కాశబోయిన ఎల్లయ్య,కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ చింతల మల్లారెడ్డి, తొందూరి ఎల్లయ్య తదితరులు వున్నారు.

## జిల్లా ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన బస్ స్టాండ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### ఎస్పీ చెన్నూరి రూపేష్



**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** సంగారెడ్డి పట్టణంలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి ఎదురుగా ,పోలీసు స్టేషన్ ప్రహరీ గోడ ప్రక్కన ఖాళీ స్థంలో గత కొన్ని సంవత్సరాలుగా దాదాపుగా 30 అంబులెన్స్ వాహనాలను నిలిపి ఉంచడం కారణంగా ప్రక్కనే ఉన్న బస్‌స్టాప్ ఉండి కూడా వాడుకొని పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇట్టి విషయమై జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ సూచనల మేరకు గురువారం ఉదయం అక్కడ నిలిపి ఉంచిన అంబులెన్స్ వాహనాల యజమానులను డ్రైవర్లను పిలిచి వారితో మాట్లాడి అన్ని అంబులెన్స్‌లను అక్కడి నుండి తీసివేయించడం జరిగింది. అదే విధంగా మున్సిపల్ కమీషనర్ సంగారెడ్డి సహకారముతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించడం జరిగింది. సంగారెడ్డి బస్ డిపో మేనేజర్ సహకారముతో అక్కడ బస్ స్టాప్ సూచిక బోర్డ్ అదేవిదముగా సంగారెడ్డి పట్టణ ప్రజలకు అవగాహన కొరకు తాత్కాలిక కంట్రోలర్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ ఎన్ భాస్కర్ తెలిపారు. సంగారెడ్డి ప్రజలకు జిల్లా ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేయబడిన బస్ స్టాండ్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలసిందిగా సూచించారు.

# పిహెచ్‌సిల పరిధిలో కుష్టు వ్యాధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** పిహెచ్‌సిల పరిధిలో కుష్టు వ్యాధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ములుగు జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య అన్నారు. జిల్లాలో మార్చి 11వ తేదీన ప్రారంభించిన కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు ఉద్యమం, లెప్రసీ కేస్ డిటెక్షన్ క్యాంపెయిన్ 14 రోజుల కార్యక్రమంలో భాగంగా గురువారం నాటికి 11 రోజులు పూర్తి అయిన సందర్భంగా జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ జిల్లాలో 15 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు 483 బృందాలు, కుష్టు వ్యాధిగ్రస్తుల కోసం ఇంటింటిని సందర్శిస్తూ అనుమానితులను గుర్తిస్తున్నారు. ఈ కార్యక్రమం ప్రారంభించిన నుండి 715 మంది అనుమానితులను గుర్తించడం జరిగింది. జిల్లాలో వరకు 2,67,728 మందిని పరీక్షించడం జరిగింది. ఇందులో 715 మంది అనుమానితులను గుర్తించడం జరిగింది. అనుమానితులలో ఇద్దరికి వ్యాధి నిర్ధారణ జరిగింది. ఇంకా రోగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నవి.

ఇప్పటి వరకు 90 శాతం సర్వే పూర్తయ్యింది. మిగిలిన మూడు రోజులలో పూర్తి చేయాల్సిందిగా వైద్యాధికారులకు, లెప్రసీ నోడల్ ఆఫీసర్లకు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలకు వైద్య సిబ్బందికి డిఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య ఆదేశించారు. అనంతరం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ వైద్యాధికారులకు లెప్రసీ నోడల్ పర్సన్‌లకు సందర్శించే టీంలందరిని ఉద్దేశించి ఇంకా ఎవరైనా అనుమానితులు శరీరంపై మొద్దుబారిన మచ్చలు లాంటివి ఏమైనా కలిగి ఉన్నట్లయితే,



ధైర్యంగా ముందుకు వచ్చి టీమ్‌లకు వారి వివరాలు అందజేయాల్సిందిగా కోరారు. ఈ సర్వేలో వచ్చిన అనుమానితులను వైద్యాధికారులు త్వరగా వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుపవల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాన్ని అధికారులు, అనధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, యువకులు జయప్రదం చేయాల్సిందిగా కోరారు.

## ఆరూరికి అభినందనల వెల్లువ



**ప్రజాపక్షం/హసన్‌పర్తి:** ఇటీవల బీజేపీలో చేరిన వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌కు హన్మకొండలోని ఆయన నివాసంలో పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రజాప్రతినిదులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ బీజేపీ జెండా ఎగురవేయాలని, వర్ధన్నపేట నియోజకవర్గంలోని తనను నమ్ముకున్న కార్యకర్తలు, నాయకులను, బీజేపీ నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు వెళ్లి నరేంద్ర మోడీ నాయకత్వంలో రాబోయే రోజుల్లో పార్టీని ముందుకు తీసుకెళ్తానన్నారు.

## మిడియా అకాడమీ చెర్మన్‌ను కలిసిన అశోక్ స్టాలిన్



**ప్రజాపక్షం/కేసముద్రం:** నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర మిడియా అకాడమీ చెర్మన్ శ్రీనివాస్ రెడ్డిని హైదరాబాదులోని తన నివాసంలో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు నద్దునూరి అశోక్, స్టాలిన్ మర్యాదపూర్వకంగా కలిసి గురువారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా స్టాలిన్ మాట్లాడుతూ శ్రీనివాస్ రెడ్డి ఎంతో శ్రేమకోర్చి అకాడమీ స్థాపనలో గతకొన్ని సంవ్సరాలుగా పనిచేసి ప్రెస్ అకాడమీకి చైర్మన్ కావడం గర్వంగా ఉంది అనిఅన్నారు. ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఉన్నటువంటి విలేకరుల కష్ట నష్ట గళాలను వినిపించుటకై బావి తరాలకు స్ఫూర్తిగా నిలవాలని భవిష్యత్తులో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు కోరుకున్నట్లుగా తెలిపారు.

## యాగశాల నిర్మాణానికి భూమిపూజ



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్:** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామంలో ని రామాలయంలో చైర్మన్ పండుగ భద్రయ్య ఆధ్వర్యంలో యాగశాల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో చైర్మెన్ మాట్లాడుతూగుడిలో యాగశాల లేక యాగం చేసే సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. అందుకే దాతల సాయంతో యాగశాల నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ సందర్భంగా దాతలు కనక దుర్గ ఆలయ ధర్మ కర్తలు పండుగ బుచ్చయ్య 5,116 లు పండుగ రాజేశ్వర్ 5,116 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ ఎడమ కుమార్, శివాలయం ఛైర్మెన్ భేతి రత్నాకర్ రెడ్డి, పూజారి వరుణాచారి, మాజీ సర్పంచ్ మార్క శ్రీనివాస్, తాటికొండ సంపత్ యాదవ్, కోరుకొప్పుల మహేందర్, పొన్నం రఘు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, రొయ్యల కనకయ్య, పర్ష రాజు తదితరులు పాల్గొన్నారు. శివాలయంలో అదేవిధంగా శివాలయంలో ఛైర్మెన్ భేతి రత్నాకర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల శివాలయం ఛైర్మెన్ గా నియమితులైన సందర్భంగా రత్నాకర్ రెడ్డిని గ్రామస్తులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొంతం శ్రీనాథ్, కుసుమ రవి, సత్యనారాయణరెడ్డి, పానుగంటి భాస్కర్, వనమాల వేద తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధులు వెంకటయ్య



**ప్రజాపక్షం/జఫర్గడ్:** స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ టీపీసీసీ ప్రధానకార్యదర్శి సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధీగా (స్టేషన్ ఘనాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ స్పోక్ పర్సన్) రఘునాథ్ పల్లి గ్రామానికి చెందిన ఎడ్ల వేంకటయ్య నియమించడం జరిగిందనీ అయినా తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను హరులైన ప్రతిఒక్కరికి అందే విధంగా కృషిచేస్తానని నా పై నమ్మకంతో నాకు ఈ పదవి అప్పగించిన ఇందిరా జిల్లా జిల్లా నాయకులకు మండల నాయకులకు, గ్రామ శాఖ అధ్యక్షులు కు నా హృదయపూర్వక ధన్యవాదము.

## కాంగ్రెస్‌పార్టీ నూతన గ్రామ కమిటీ ఎన్నిక



**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** కాంగ్రెస్‌పార్టి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జి సింగపురం ఇందిర ఆదేశాల మేరకు గురువారం మండలంలోని వడిచర్ల గ్రామంలో మండల కాంగ్రెస్‌పార్టి ఆధ్వర్యంలో నూతన గ్రామశాఖ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామశాఖ అధ్యక్షులుగా కోతి రాములుగౌడ్, ఉపాధ్యక్షులుగా గండి కార్తిక్, ఎండీ యాకూబ్, ప్రధాన కార్యదర్శిగా సానిక భద్రయ్య, కార్యదర్శులుగా కొంగర స్వామి, కొలుపుల నరేష్, కోశాధికారిగా గుండె పాండు, సహాయ కార్యదర్శిగా కానిగంటి రవి, మనుపాటి ఎల్లయ్య, సోషల్ మీడియా కన్వీనర్‌గా దూసర శంకర్‌లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టి మండల అధ్యక్షుడు కొల్లూరి శివకుమార్, మండల ఇంచార్జి బూడిద సదానందం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటకోరు సంపత్, కాంగ్రెస్‌పార్టి నాయకులు చిట్కుల వెంకటేష్, ఉపేందర్,జోగు పరుశరాములు, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వినియోగం పై అవగాహన కార్యక్రమం




**ప్రజాపక్షం/కేసముద్రం:** ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో పార్లమెంటు ఎన్నికలు 2024లో భాగంగా స్వీప్ అవగాహన సదస్సుగురువారం జరిగింది. ఈ కార్యక్రమమం కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఆర్‌డిఓ పురుషోత్తం హాజరై ప్రసంగించి మాట్లాడుతూ, 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన వారు 100 ఓటు వేసే విధంగా మీ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని పిల్లలకు తెలియజేశారు. పిల్లల చేత ఓటర్ అవగాహనపై ఎస్సే రైటింగ్ కాంపిటేషన్, డ్యాన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దారు దామోదర్, డిఆర్డిఏ డిపిఎం రాజు, ఏపిమ్ రాజీర్, సీసీలు వెంకటనారాయణ, అశోక్ పాల్, శ్యాము కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కంపెనీ యాజమాన్యం సైకిళ్ల పంపిణీ




**ప్రజాపక్షం/కేసముద్రం:** మండలంలోని అర్పణపల్లి గ్రామం లో 7, 8, 9వ తరగతి బాల బాలికలకు ఉప్పరపల్లి గ్రామానికి ప్రతి రోజు నడుచుకుంటూ స్కూల్ కు వెళితున్నారని, చాలా ఇబ్బందులుకు గురువుతున్న విషయాన్నీ తెలుసుకున్న అర్పణపల్లి గ్రామ యువకుడు గంధం భరత్ మెడ్ వెస్ట్ క్వారీ అధినేత కొల్లారెడ్డి రాఘవరెడ్డి ద్రుష్టి కి తీసుకెళ్లగా వెంటనే స్పందించి క్వారీ జీఎం.వినయ్ రెడ్డి, సమ్మిరెడ్డి, మల్లయ్య హెచ్‌ఆర్.రామకృష్ణ గురువారం రోజు అర్పణపల్లి ప్రభుత్వ పాఠశాలలో 22సైకిల్ల ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గంధసిరి స్వరూప, మాజీ సర్పంచ్ గంధసిరి వెంకన్న, మోడం రాజు, చీర వెంకన్న, గంధం సంతోష్, గంధసిరి సంతోష్ అంగన్వాడి టీచర్స్ రేణుక, సౌందర్య యట వీరన్న, ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బిసిల వాటా కోసం ఎర్రకోటను ముట్టడిస్తాం




**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి :** చట్ట సభల్లో బిసిల వాటా కోసం ఎర్రకోటను ముట్టడిస్తామని బిసి సంఘాల నాయకులు పాలకులను హెచ్చరించారు. మహబూబ్‌నగర్ జిల్లా నవాబుపేట మండలం మిరుగోన్‌పల్లి గ్రామంలో పండుగ సాయన్న ఈ నెల చేపట్టిన పాదయాత్ర గురువారం జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం ఖిలాషాపురం గ్రామానికి చేరింది. సకల సామాజిక రంగాల్లో బిసిలకు రావాల్సిన న్యాయమైన వాటా సాధన ఉద్యమమంలో బాగంగా చట్ట సభల్లో బిసి న్యాయమైన వాటా రావాల్సిన అవసరం ఉందన్నారు. పార్లమెంట్ ఎన్నిక రీత్యా పాదయాత్రను వాయిదా వేయడం జరిగిందన్నారు. ఎన్నికల అనంతరం మళ్లీ ఖిలాషాపురం గడ్డ నుండే పాదయాత్ర ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బృందం ఆల్ ఇండియా ఓబిసి జాక్ వైస్ ఛైర్మన్లు పటేల్ వనజ, వెలుగు అనిత, ఏటిగడ్డ అరుణ, దిడ్డి విష్ణుమూర్తి, గిరగాని బిక్షపతి గౌడ్, ఎర్ర శ్రీహరి, సురారపు రమాదేవి, విశ్వపతి బత్తుల రాంనరయ్య, పంతులు మల్లయ్య కలాల్ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యేకు బిగ్ షాక్ ...

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి బిగ్ షాక్ తగిలింది.ఈయన సోదరుడిని పోలీసు కస్టడీలోకి తీసుకున్నారు. అక్రమ మైనింగ్ కేసులో పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అరెస్ట్ అయ్యి కంది జైలుకు వెళ్లిన సంగతి తెలిసిందే. అయితే ఈ కేసులో మరిన్ని విషయాలను రాబట్టేందుకు పోలీసులు మూడు రోజుల పాటు కస్టడీని కోరారు. ఈ మేరకు గురువారం కోర్టు మూడు రోజుల పాటు కస్టడీకి అనుమతి ఇచ్చింది. ముందుగా 14 రోజుల పాటు రిమాండ్ విధించిన కోర్టు ప్రస్తుతం పోలీసులకు క స్టడీకి అనుమతి ఇవ్వడంతో ఈ కేసుపై మరింత ఉత్కంఠ నెలకొంది. ఈ అక్రమ మైనింగ్ వ్యవహారంలో ఇంకా ఎవరి పాత్ర ఉంది అనే కోణంలో పోలీసులు తమ విచారణ కొనసాగించనున్నట్లు సమాచారం

## ఎన్నికలు పూర్తయిన తరువాతనే పట్టా భూముల్లో కార్యకలాపాలు జరపాలి

**ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి :** హైకోర్టు డబ్ల్యు పి నెం. 7909/2023 తేది 13.12.2023 లోని ఆదేశాల మేరకు ఇండస్ట్రీయల్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సోసైటీ బండ్ల గూడ రి.నం టీజీ 925 కు ఎన్నికలు వీలైనంద త్వరగా పూర్తి చేయబడతాయని, ఇండస్త్రీయల ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సోసైటీ బండ్ల గూడ ఎన్నికలు ముగిసి కొత్త సభ్యుల ఎన్నిక ప్రక్రియ పూర్తి అయ్యే వరకు పర్సన్ ఇన్ చార్జీ స్వాదీనంలో ఉన్న పటాన్చెరు. అమీన్పూర్ రామచంద్రాపురం మండలములలోని పట్టా భూముల్లో ఏలాంటి కార్యకలాపాలు చేయవద్దని ప్రజలందరికి తెలియజేయుచున్నారు. ఈ విషయంలో ఏలాంటి ఉల్లంఘనలైనా జరిగినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడునని హైకోర్టు వారు తెలియజేసారు.

## ఎంపి ఎన్నికలలో కాంగ్రెస్ సత్తా చాటాలి



**ప్రజాపక్షం/తొర్రూరు రూరల్ :** పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని తొర్రూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పయ్యావుల ప్రవీన్ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని పోలేపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో వరంగల్ ఎంపి పదవికి కాంగ్రెస్ బరిలో ఎవరూ ఉన్న తొర్రూరు మండలం నుండి అత్యధిక ఓట్లు వచ్చేలా యువత కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో నాలుగు గ్యారంటీలను అమలు చేశారని, త్వరలోనే మిగతా రెండు గ్యారంటీలను అమలు చేసే దిశగా ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకవెళ్ళే బాధ్యతను పార్టీ కార్యకర్తలు, యూత్ నాయకులు శాయశక్తులా కృషి చేయాలన్నారు.

## ధ్వజస్తంభ ఉత్సవాల్లో పాల్గొన్న బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి



**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** జహీరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్ కుమార్, ఆందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తో అల్లాదుర్గంలోని పురాతన వెంకటేశ్వర ఆలయంలో ధ్వజ స్తంభ విగ్ర ప్రతిష్ట కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. ఆలయ అర్చకులు వేద మంత్ర ఉత్సరణతో వారికి స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని భగవంతుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిల్ కుమార్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులుపల్లగడ్డ నరసింహులు, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు అంజి యాదవ్, ఎంపీటీసీ దశరథ్, బిఆర్ఎస్ నాయకులు శివరాం, తదితరులున్నారు.

## సాదాసీదాగా సర్వ సభ్య సమావేశం



**ప్రజాపక్షం/రేగోడు:** మండల పరిషత్ కార్యాలయంలోని గురువారం ఎంపీపీ సరోజిని ఆధ్వర్యంలో సర్వసభ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి శ్వేత మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి తెల్ల మచ్చల సర్వే నిర్వహిస్తున్నామని ఈరోజు ఒక కేసు రిజిస్ట్రేషన్ జరిగిందని అన్నారు. ఎండాకాలంలో నీరు బాగా త్రాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సీతారామవ్వ, వైస్ ఎంపీపీ వెన్నెల, ఎంపిటిసి నాగిరెడ్డి, నర్సింలు, వ్యవసాయ శాఖ అధికారి జావిద్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కొనసాగుతున్న సామాజిక తనిఖీలు



**ప్రజాపక్షం/తొర్రూరు :** మహబాదు జిల్లా తొర్రూరు మండలంలోని 29 గ్రామ పంచాయతిలలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకంలో భాగంగా 202223 సంవత్సరంలో జరిగినటువంటి అభివృద్ధి పనులపై సాట్ వారి ఆద్వర్యంలో ముమ్మరంగా సామాజిక తనికీ కొనసాగుతున్నది. గురువారం తొర్రూరు మండలంలోని అమ్మాపురం గ్రామంలో జరిగినటువంటి ఉపాధి హామి పనులలో భాగంగా కూలీలకు గాను రూ. 9,19,216 మెటీరియల్ ఖర్చులకు గాను, రూ. 3,20,573 ఖర్చు చేయడం జరిగిందని, వీటికి సంబంధించిన కొలతల పుస్తకాలు మరియు మస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని అమ్మాపురం బిఆర్పి వేల్పుల యాకయ్య అన్నారు. గ్రామంలోని శ్రీరాముల కుంటలో జరిగిన రేగడి పూడికతీత పనులకు సంబంధించిన కొలతలను పంచాయతి కార్యదర్శి శ్రావణి సమక్షంలో పని ప్రదేశాన్ని భౌతికంగా పరిశీలించిన అనంతరం కొలతలను తీసుకోవడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో విఎస్ఎ కుర్ర సాత్విక్, ఫీల్డ్ అసిస్టెంట్ యాకయ్య, గ్రామ పంచాయతి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/తొర్రూరు :** ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు సెక్టార్ అంగన్ వాడీ సూపర్ వైజర్ శోభ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పోషణ్ పక్వాడ్ వారోత్సవాలను నిర్వహించారు. ఈసందర్భంగా శోభ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలకు, చిన్న పిల్లలకు అంగన్ వాడీ కేంద్రాలలో పాలు, గుడ్లు, పౌష్టికాహారం, బాలామృతం అందిస్తున్నామని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిడ్డ ఎదుగుదలకు తప్పనిసరిగా తల్లి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని కోరారు. చిరుధాన్యాలు, పాలతో చేసే పదార్థాలు తదితర పౌష్టికాహారంపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం రాజసుకన్య, అంగన్ వాడీ టీచర్లు లలిత, సాంబలక్ష్మి , ఫిరోజా, ప్రమీల, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, బాలింతలు, గర్భిణీలు, పాల్గొన్నారు.

## జహీరాబాద్ పార్లమెంట్‌లో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** జహీరాబాద్ పార్లమెంట్‌లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యమని డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్ అన్నారు. నిజమైన ఉద్యమ కారుడు రైతు బిడ్డ గాలి అనిల్ కుమార్ ఓటు వేసి పార్లమెంట్‌కు పంపించాని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు మతం, కులం పేరుతో ప్రజలను మోసంచేసేందుకు కొన్ని పార్టీలు చూస్తున్నాయన్నారు. సెక్యూలర్ పార్టీ ఐన బీఆర్ఎస్ ను అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్ అసెంబ్లీ ఎన్నికల్లో జహీరాబాద్ అసెంబ్లీ ప్రజలు బీఆర్ఎస్ ను ఆదరించారు. పార్లమెంట్ ఎన్నికల్లోనూ కారు గుర్తుకు ఓటు వేసి గాలి అనిల్ కుమార్‌ను గెలిపించాలని కోరారు

## పాడుబడిన గుడిసెలో వ్యక్తి మృతి...



**ప్రజాపక్షం/వెల్దుర్తి :** గ్రామం పక్కనే ఉన్న వ్యవసాయ పొలంలోని ఓ పాడుబడిన పూరిగుడిసెలో ఓ వ్యక్తి మృతిచెందగా, వ్యక్తి మృతి అనుమానాస్పదంగా ఉండడంతో కేసు నమోదు చేసిన పోలీస్‌లు దర్యాప్తు చేస్తున్నారు. వెల్దుర్తి ఎస్సై నవత తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన అరిగె కుమార్(42) మంగళవారం రాత్రి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబసభ్యులు, ఇరుగుపొరుగు వారు వెతకగా బుధవారం రాత్రి గ్రామం పక్కనే ఉన్న వాటర్ ట్యాంకు సమీపంలోని వ్యవసాయ పొలంలో పాడుబడిన పూరిగుడిసెలో మృతిచెంది కనిపించారు. దీంతో కుమాన్ అన్న శ్రీహరికి కుటుంబసభ్యులు ఫోన్ చేసి తెలుపగా ఘటన స్థలానికి వచ్చిన శ్రీహరి కుమార్ ఒంటిపై ప్యాంటు లేకపోవడం, శరీరంపై గాయాలు కావడంతో కుమార్‌ను ఎవరో హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తూ తమకు ఫిర్యాదు చేశారన్నారు. శ్రీహరి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి గురువారం ఉదయం డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీంలతో ఘటన స్థలంలో ఆధారాలు సేకరించారు, డాగ్‌స్క్వాడ్ ఘటన స్థలం నుండి గ్రామంలోని పలు వీధులలో తిరిగి స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద కు వచ్చి ఆగింది. వివరాలను సేకరించిన పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేయాలి



**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** గ్రామాభివృద్ధికి కృషి చేయాలని జీవంత్రాలపల్లి స్పెషల్ ఆఫీసర్‌కు గ్రామస్తులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవింత్రాలపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని, అలాగే ప్రతి సంవత్సరం బతుకమ్మ సంబరాలు గ్రామంలో ఉన్న మహిళలు సంతోషంగా ఆడుకునే స్థలాన్ని కొందరు కబ్జా చేస్తున్నారు. దానిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు అంటున్నారు. ఇంతకుముందున్న తహసీల్దారు నారాయణస్వామి బతుకమ్మ స్థలాన్ని కబ్జా చేసినప్పుడు అక్కడ వేసిన గుడిసెలు తొలగించి మహిళలకు బతుకమ్మ స్థలాన్ని ఏర్పాటు చేశారు. కానీ మరల అదే స్థలంలో ఎన్నికల కోడ్ పడడం వలన ఏమి చేయరను కొని బతుకమ్మ స్థలాన్ని కబ్జా చేస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని బతుకమ్మ స్థలాన్ని బతుకమ్మ ఆడుకునే మహిళకే ఉండాలని గ్రామస్తులు అంటున్నారు. గ్రామాభివృద్ధి కొరకు గ్రామంలో ఉన్న ప్రజలందరూ కృషి చేయాలని గ్రామ పెద్దలు అంటున్నారు.

## సబ్బండ వర్గాలకు సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం



**ప్రజాపక్షం/నిజాంపేట్:** ఇందిరమ్మ రాజ్యంలో సుబ్బండ వర్గాలకు సామాజిక న్యాయం అందించేలా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జెల్లా లక్ష్మణ్ గౌడ్ అన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కుల వృత్తులకు కులాలకు ప్రభుత్వం అండగా నిలవాలన్న సంకల్పంతో 16 కులాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం ఒక గొప్ప చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను వంద రోజుల్లోపు అమలు చేసి ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకున్న గొప్ప ప్రభుత్వమని ఆయన అన్నారు.

## నష్టపోయిన పంటల సమగ్ర నివేదికను అందజేయాలి

**ప్రజాపక్షం/పాపన్నపేట:** అకాల వర్షాల తో చేతికొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. నష్టపోయిన పంట పొలాల గురించి అధికారులు సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి కోరారు. గురువారం ఆయన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు వినతి పత్రం అందజేసినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గత వారం రోజుల కురిసిన వడగండ్ల వానతో చేతికి వచ్చిన పంట పూర్తిగా దెబ్బతిన్నాయి. వరి పొలాలలో చాలా నష్టం జరిగినందున ఎకరాకు 15 వేల రూపాయలు చొప్పున రైతులకు నష్టపరిహారం అందజేయాలని వారు కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులకు న్యాయం జరిగే విధంగా నివేదిక ఇవ్వాలని కోరారు.

## నూతన ఏపిపి సుబాష్ రాథోడ్‌కి ఘన సన్మానం



**ప్రజాపక్షం/జహీరాబాద్:** న్యాయశాఖ విభాగంలో సూర్యాపేట కోర్టులో జహీరాబాద్ నివాసి అయిన సుభాష్ రాథోడ్ ఏపిపిగా విధులు నిర్వహిస్తూ గత నాలుగు రోజుల క్రితం స్థానిక జహీరాబాద్ కోర్టులో ఏపీపిగా నియమకమైన విషయం తెలిసిందే. గురువారం మొగుడం పల్లి మండలానికి చెందిన చవాన్ నరేష్ బృందం స్థానిక కోర్టు భవనంలో నూతన ప్రభుత్వ ఏపిపి సుభాష్ రాథోడ్ ని పూలమాల శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చవాన్ నరేష్ నాయక్ మాట్లాడుతూ స్థానిక గిరిజన ముద్దుబిడ్డ జహీరాబాద్ కోర్టులో ఏపిపిగా నియామకం అవ్వడం మన జహీరాబాద్ ప్రాంత గిరిజనులకు గర్వకారణం అని అన్నారు. స్థానిక కోర్టులో ప్రభుత్వ ఏపిపిగా పని చేస్తున్న శ్రీపాల్ రెడ్డి, సూర్యాపేట కోర్టు ఏపిపిగా బదిలీపై వెళ్లారు. కార్యక్రమంలో చవాన్ నరేష్ నాయక్, అజయ్, విజయ్ చవాన్ పాల్గొన్నారు.

## గ్రామాలలో ఎన్నికల కోడ్ అమలు చేయాలి



**ప్రజాపక్షం/గోవిందరావుపేటః** పార్లమెంట్ ఎన్నికల కోడ్‌లో భాగంగా ముందస్తు చర్యలుగా గ్రామాల్లో పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను ఎంపిడిఓ జవహర్‌రెడ్డి ఆద్వర్యంలో చల్వాయి గ్రామంలో తొలగింపు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ జవహర్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో ముందస్తు చర్యల్లో అన్ని గ్రామాల్లో అన్ని పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలను, పార్టీ బోర్డులను, తదితర కటౌట్లను తొలగింపు చేస్తున్నామని పార్లమెంట్ ఎన్నికలు అయ్యేంత వరకు ఎలాంటి ఫ్లెక్సీలను పెట్టరాదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భారతి, చల్వాయి గ్రామ పారిశుధ్య కార్మికులు, పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం



ప్రజాపక్షం/నెక్కొండ: మున్నూరు కాపు కార్పొరేషన్ హర్షణీయమని మున్నూరు కాపు నాయకులు అన్నారు. గురువారం తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి, నర్సంపేట ఎంఎల్ఏ దొంతి మాధవరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్నూరు కాపుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు మాదాసు రవి, మండల ఉపాధ్యక్షులు బండి శివకుమార్, ప్రధాన కార్యదర్శులు పడాల రవికుమార్, ఎడ్ల సురేందర్, సహాయ కార్యదర్శి మద్దికుంట్ల నగేష్, పట్టణ అధ్యక్షులు బైరు కుమారస్వామి, పాల్గొన్నారు.

## చిరుధాన్యాలలోని పోషకాలపై అవగాహన



ప్రజాపక్షం/గోవిందరావుపేట: మండలంలోని రైతు వేదికలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. దీనిలో తహసీల్దారు సృజన్‌కుమార్, ఎంపిడిఓ జవహర్‌రెడ్డి, డాక్టర్ సునీత, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు జయలక్ష్మి, కళావతి, పోషణ పక్షం కోఆర్డినేటర్ శ్రావణి, శిరీషలు పాల్గొన్నారు. వీరు గ్రామాలలో జరిగే గర్భిణీ బాలింతలకు తల్లులకు కిషోర బాలికలకు చిరుధాన్యాలలో ఉండే పోషక విలువల గురించి, తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉండే ఆహార పదార్థాలను అందుబాటులో ఉండే ఏ సీజన్‌లో దొరికే పండ్లను ఆ సీజన్‌లో తినాలని, మారుమూల గ్రామాలలో నివసించే గర్భిణీ బాలింతలకు అంగన్‌వాడీ టీచర్‌తో చాలా అవసరం తల్లి తర్వాత తల్లి లాంటిదని వివరించారు. ప్రీ స్కూల్ పిల్లను ఒక తల్లిలాగాఅనంతరం ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, తల్లులు, ఏఎన్ఎంలు, పాల్గొన్నారు.

## ఎంఎల్ఏకు వినతి పత్రం అందజేత..

ప్రజాపక్షం/చేర్యాల: చేర్యాల నుండి శాబాస్ గూడెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గురువారం స్థానిక ప్రజాప్రతినిధులు ఎంఎల్ఏ పల్లా రాజేశ్వర్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నిత్యం రోడ్డు వెంట కొమురవెల్లి,కొండపోచమ్మ,యాదగిరిగుట్ట మీదుగా హైదరాబాద్‌కు వెళ్తుంటారని ఈ రహదారి రద్దీగా ఉండటం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున ప్రమాదాల నివారణకు డబుల్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టాలని ఎంఎల్ఏను కోరగా సానుకూలంగా స్పందించగా స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంఎల్ఏకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చేర్యాల ఎంపీపీ కర్ణాకర్,కడవెర్గు ఎంపిటిసి యాదగిరి,కర్ణాకర్,అనంతుల మల్లేశం,గదరాజు చందు,పర్వతాలు,కనుకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమించి మోసం చేశాడని ప్రియుడి ఇంటి ముందు అమ్మాయి ధర్నా..

ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి: తనను ప్రేమించి ఒక బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత మోసం చేశాడని సిద్దిపేట మండలం ఇమాంబాద్ గ్రామానికి చెందిన అంబిగల్ల స్వాతి చాల కాలంగా ప్రేమలో ఉన్నారు.నిందితుడు అమ్మాయిని శారీరకంగా వాడుకోని గర్భవతిని చేసి సంబంధం లేదని చెప్ప



డంతో భాధితురాలు కుటుంబ సభ్యులతో కలిసి వన్ టౌన్ పోలీస్ట్ షన్‌లో పిర్యాదు చేసింది.కోర్టులో ఉండగా నిందితుడు తండ్రి అయ్యాడు.ఆడ శిశువుకు జన్మనిచ్చారు.డిఎన్ఏ పరీక్షలు పూర్తయిన తర్వాత శిశువుకు తండ్రి అతనే అని రుజువైంది.ఇప్పుడు వివాహం చేసుకోమ్మని అంటే ఇబ్బంది పెడుతున్నారని తన శిశువుకు తనకు ఆధారం చూపాలని భాధితురాలు మహిళా సంఘాల సహకారంతో కుటుంబ సభ్యులతో కలిసి నిందితుని ఇంటి ముందు బైటాయించింది.

# జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు

**2634 సిగరేట్ ప్యాకెట్స్ ,250 లీటర్ల అక్రమ డీజిల్, 74 లీటర్ల అక్రమ మద్యం సీజ్**



ప్రజాపక్షం /సంగారెడ్డి ప్రతినిధి: జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ ఆదేశాను సారంగా అసాంఘిక చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలపై జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులు చేసారు. ఈ దాడులలో 2634 సిగరేట్ ప్యాకెట్స్ ,250 లీటర్ల అక్రమ డీజిల్, 74 లీటర్ల అక్రమ మద్యం సీజ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల అసాంఘిక చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టేందుకు విస్తృత స్థాయిలో దాడులు నిర్వహించడం జరగుతుంది. ఈ దాడులలో భాగంగా ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రభుత్వంచే నిషేదించబడిన సిటరేట్లను అమ్ముతూ ప్రభుత్వ ఆదాయానికి గండ కొడుతూ జోగిపేటలో అక్రమ సిగరేట్లను అమ్ముతున్న షాప్ లపై జిల్లా స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 2634 సిగరేట్ ప్యాకెట్స్ సీజ్ చేసి జోగిపేట పోలీసు స్టేషన్ నందు అప్పగించారు. గౌండ్ల జైపాల్ తండ్రి రాములు పోచాపూర్ కల్హేర్ మండలం ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా బెల్ట్ షాప్ నడుపుతుండగా స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 25,410 లీటర్ల మద్యాన్ని సీజ్ చేసి కల్హేర్ పోలీస్ స్టేషన్ నందు అప్పగించారు సంగారెడ్డి రేణుక మాత వైన్స్ పక్కన గల ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నందు బెల్ట్ షాప్ నడుపుతుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 26,090 లీటర్ల మద్యం రూ. 6910 సీజ్ చేసి సంగారెడ్డి టౌన్ పోలీసు స్టేషన్ నందు అప్పగించారు. బొల్లాని జగన్ తండ్రి బాలయ్య భరత్ కిరణాల దుకాణం నివాసం కొడకంచి జిన్నారం మండలం తన కిరాణం షాప్ నందు బెల్ట్ షాప్ నడుపుతుండగా టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించ 23 లీటర్ల మద్యాన్ని ఏలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా అమ్ముతున్న 250 లీటర్ల డిజిల్ సీజ్ చేసి జిన్నారం పోలీస్ స్టేషన్ నందు అప్పగిం

# ఖాతాదారుల సమస్యలపై పట్టింపేది?



ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మండల కేంద్రంలోని ఎస్‌బిఐ బ్యాంక్‌లో డబ్బులు జమ చేసిన ప్రతి ఖాతాదారుడికి పాసుబుక్కులో ప్రింట్ తీసుకోవడం కోసం బ్యాంక్ వారు ఏర్పాటుచేసిన ప్రింటింగ్ మిషన్ నెలల కొద్ది రిపేర్‌లోనే ఉంది. దీనితో ఖాతాదారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. 3వేలకు పైగా ఉన్న ఖాతాదారులు ఉన్న బ్యాంక్ నెక్కొండ ఎస్‌బిఐ ఇందులో సిబ్బంది కొరత కూడా ఉంది. 39 గ్రామ పంచాయతీలలో నెక్కొండ ఎస్‌బిఐ బ్యాంక్ పరిధిలో దీక్షకుంట, నెక్కొండ, బంజారపల్లి, చంద్రుగొండ, గొల్లపల్లి, పత్తిపాక, గుండ్రపల్లి, పనికర, చింత నెక్కొండ పరిసర గ్రామాలలోని మహిళా సంఘాలు వారి నెల వారి పొదుపులు, బ్యాంకు రుణాలు, లింకేజి రుణాలు రమారమీ ఈ గ్రామాలలో 500 వరకు మహిళా గ్రూపులు వీరితో పాటు సాధారణంగా బ్యాంకులో సేవింగ్ చేసుకునేవారు, నిత్యం వందలాది మంది బ్యాంకులో డబ్బులు జమ చేసుకున్న అనంతరం పాస్ బుక్కులలో ప్రింట్ తీసుకోవాలంటే మిషన్ రిపేర్‌లో ఉండడంతో బ్యాంక్ అధికారులను సంప్రదిస్తే ఎవరు సరైన సమాధానం చెప్పలేక చేతులెత్తేశారు. దీనిలో మహిళా సంఘాల లీడర్లు ప్రతి నెల బ్యాంకులో చెల్లించే డబ్బులు ప్రింట్ చూపెట్టక పోవడంతో గ్రూపు సభ్యుల అనుమానాలు ఎక్కువ గ్రూప్ లీడర్లను ప్రశ్నించడంతో వారు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేకమైన చొరవ చూపి ప్రింటింగ్ మిషన్ రిపేర్ చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఖాతాదారులు కోరుతున్నారు.

# వరంగల్ పార్లమెంట్ జోనల్ బిజెపి మోర్చా ఇన్‌చార్జిగా కొత్త సురేందర్

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: వరంగల్ పార్లమెంట్ జోనల్ బిజెపి ఎస్‌టి మోర్చా ఇన్‌చార్జిగా కొత్త సురేందర్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి కిషన్‌రెడ్డి ఆదేశాల మేరకు బిజెపి ఎస్‌టి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్రమోడీని మూడవసారి ప్రధాని చేయడమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రంలోని 3 పార్లమెంట్ జోన్‌ల వారీగా బిజెపి ఎస్‌టి మోర్చా ఎన్నికల ఇన్‌చార్జిలను తెలంగాణ రాష్ట్ర బిజెపి ఎస్‌టి మోర్చా అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ప్రకటించారు. బిజెపి ఎస్‌టి మోర్చా వరంగల్ జోన్‌గా కొత్త సురేందర్‌ని నియమించడం జరిగింది. బిజెపి ఎస్‌టి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి ప్రధాన మంత్రి కావడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న పార్లమెంట్ సీట్లు మొత్తం భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకునే విధంగా పనిచేయాలని అన్నారు. అదేవిధంగా 10 సంవత్సరాల కాలంలో నరేంద్రమోడీ చేస్తున్న పనులను పథకాలను ప్రతి ఒక్క లబ్దిదారునికి చేరవేసే విధంగా కార్యకర్తలు పనిచేయాలని అన్నారు. నాపై నమ్మకంతో వరంగల్ జోనల్ ఇన్‌చార్జిగా ఎన్నిక చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి, బిజెపి ఎస్‌సి మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కళ్యాణ్‌నాయక్, బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాంలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని ధీమా వ్యక్తం చేశారు.



# బిట్స్ హైస్కూల్‌లో అంతర్జాతీయ అటవీ దినోత్సవ వేడుకలు

ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధి: ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ హైస్కూల్‌లో అంతర్జాతీయ అటవీ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు పస్రా రేంజ్ ఆఫీసర్ మాధవి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అటవీ సంపద, పర్యావరణంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు అడవుల పరిరక్షణపై విద్యార్థుల పాత్ర విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి కొలగాని ప్రణీత, రెండవ బహుమతి పి గమన స్వేచ్ఛలు గెలుపొందారు. గ్లోబల్ వార్మింగ్ అడవుల పరిరక్షణపై నిర్వహించిన వక్తృత్వ పోటీలో మొదటి బహుమతి పి మనోజ్‌కుమార్, సాహజ్ రెండవ బహుమతి గెలుపొందారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె రజనీకాంత్ మాట్లాడుతూ ప్రస్తుత ప్రపంచంలో సహజ వనరులు తరిగిపోవడం వలన ప్రకృతిలో అసమతుల్యత ఏర్పడి మానవ జీవన విధానం ప్రమాదంలో పడే అవకాశం ఉంది, కాబట్టి సహజ వనరులను పెంచుకోవడానికి అధికశాతం మొక్కలు పెంచాలన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి తన పుట్టిన రోజు ఒక మొక్క నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు నవీన్, శోభన్, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను గెలిపిస్తే రైతులకు, రైతుకూలీలకు న్యాయం

**ప్రజాపక్షం/జహీరాబాద్:** గత పది సం రాల్లో బిఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల అభివృద్ధి కోసం పని చేసిందని, సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా కేసీఆర్ కృషి చేశారని, ఏదో అద్భుతం చేస్తారని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇస్తే ఇప్పటికే వంద రోజుల్లోనే పాలనలో విఫలం అయ్యారని, రైతు భరోసా కింద ఎకరానికి 15 వెయ్యిలు ఇస్తామని ఇప్పటివరకు అమలు చేయలేదని, ఆసరా పెన్షన్ 2016 నుంచి 4 వెయ్యిలకు పెంచి ఇస్తామని ఇవ్వలేదని, మహాలక్ష్మి పథకం కింద ప్రతి గృహినికి 2500 రూపాయలు ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని, వంద రోజుల పాలనలోనే ప్రజలకు అబద్ధాలు చెప్పి వంచించారని మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన జహీరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ మండిపడ్డారు. గురువారం నాడు సంగరెడ్డి జిల్లా శాసనసభ పరిధి ఝూరసంగం మండల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిలుగా శాసనసభ సభ్యులు కోనింటీ మాణిక్ రావు, జహీరాబాద్ బిఅర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి గాలి అనిల్ కుమార్ హాజరయ్యారు. వారికి మండల పార్టీ అధ్యక్షుడు నేతకని వెంకటేశం, ఝూరసంగం మండల జడ్పిటిసి వినిల నరేష్ బృందం గజమాలతో ఘణంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మణిక్ రావు, మండల పార్టీ ముఖ్య నాయకులకు ఎంపీ అభ్యర్ధిని ఈ సందర్బంగా పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేశం, జెడ్పీటీసీ వినీల నరేష్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్, మాజీ ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, సీనియర్ నాయకులు ప్రభు పటేల్, జి.నర్సింలు, వెంకట్ రెడ్డి, శంకర్, అజీం మైనారిటీ ఎల్గొయి, మాజీ సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు జగదీష్, మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ లు మొహమ్మద్ హఫీజ్, కొల్లూరు రాజు, బర్దిపుర్ రాజు, సొసైటీల చైర్మన్ లు డైరెక్టర్ లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## మండల వనరుల కేంద్రాన్ని సందర్శించిన జిల్లా సెక్టోరియల్ అధికారి



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** మండల కేంద్రంలోని మండల వనరుల కేంద్రాన్ని గురువారం రోజున జిల్లా సెక్టోరియల్ అధికారి జ్యోతి సందర్శించారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అందరూ కూడా UDISE PLUSS లో విద్యార్థుల వివరాలను సరి చూసుకోవడం, అమ్మ ఆదర్శ పాఠశాల (ఏఏపి) కు సంబంధించిన అన్ని పాఠశాలలో కొత్త అకౌంట్లను ఓపెన్ చేయడం గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిలు మిస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

## పేట మున్సిపల్ చైర్‌పర్సన్‌ను సన్మానించిన వీరశైవ చౌకి మఠం సమాజ సభ్యులు



**ప్రజాపక్షం /సదాశివపేట :** సదాశివపేట మున్సిఫల్ చైర్‌పర్సన్‌ను వీరశైవ చౌకి మఠం సమాజ సభ్యులు సన్మానించారు. సదాశివపేట మున్సిఫల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా భాద్యతలు చేపట్టిన అపర్ణ శివరాజ్‌పాటిల్ వారి స్వగృహమున శాలువా ,గజమాల పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి నట్లు వీర సమాజం చౌకీ మఠం అధ్యక్షులు చీల మల్లన్న తెలిపారు. సమాజ సభ్యులందరు కూడా వారిని సన్మానించే మిఠాయిలు తెపించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బోడగామ శ్రీ శైలం, కోశాధికారి పులిమామిడి వీరేశం, ఉల్లిగడ్డనాగన్న ,అంజయ్య, వీరప్ప ,గోడపలి రవి, ఈశ్వర్ నాగిశెట్టి ఉల్లిగడ్డల శివకుమార్, మల్లయ్య స్వామి చందు స్వామి, రాచన్న స్వామి, మహేష్ స్వామి, సంగమేశ్వర్ రాజు తదతరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు పూర్తయిన తరువాతే పట్టా భూముల్లో కార్యకలాపాలు జరపాలి

**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** హైకోర్టు డబ్ల్యు పి నెం. 7909/2023 తేది 13.12.2023 లోని ఆదేశాల మేరకు ఇండస్ట్రీయల్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సోసైటీ బండ్ల గూడ రి.నం టీజీ 925 కు ఎన్నికలు వీలైనంద త్వరగా పూర్తి చేయబడతాయని, ఇండస్రీయల ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ హౌస్ బిల్డింగ్ సోసైటీ బండ్ల గూడ ఎన్నికలు ముగిసి కొత్త సభ్యుల ఎన్నిక ప్రక్రియ పూర్తి అయ్యే వరకు పర్సన్ ఇన్ చార్జీ స్వాదీనంలో ఉన్న పటాన్చెరు. అమీన్పూర్ రామచంద్రాపురం మండలములలోని పట్టా భూముల్లో ఏలాంటి కార్యకలాపాలు చేయవద్దని ప్రజలందరికి తెలియజేయుచున్నారు. ఈ విషయంలో ఏలాంటి ఉల్లంఘనలైనా జరిగినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడునని హైకోర్టు వారు తెలియజేసారు.

## శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి జైశ్రీరామ్ యూత్ విరాళం



**ప్రజాపక్షం/అల్లాదుర్గం :** శ్రీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధికి జైశ్రీరామ్ యూత్ అసోసియేషన్ తరపున 21 వేల రూపాయల విరాళం ఆలయ కమిటీకి సభ్యులు అందజేశారు. స్వామి ధ్వజ స్తంభ విగ్రహ ప్రతిష్ట ఉత్సవాలలో భాగంగా యూత్ సభ్యులు ఉత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, ఉపాధ్యక్షులు దుర్గయ్య, గోపాలకృష్ణ, సంతోష్ కుమార్, కోశాధికారి సిద్ధన్న, కార్యదర్శి నరసింహులు, సహాయ కార్యదర్శి సతీష్ కుమార్, ప్రచార కార్యదర్శి సురేష్, సభ్యులు భూం రెడ్డి రమేష్, సంతోష్, శంకర్, తదితరులున్నారు.

## శాంతి భద్రతల పరిరక్షణ పౌరులందరి బాధ్యత



**ప్రజాపక్షం/గణపురం :** శాంతియుత వాతావరణం లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి పౌరులు, రాజకీయ నాయకులు అందరూ పోలీసులకు సహకరించాలని గణపురం మండల ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్సై మాట్లాడారు. జూన్ 4వ తేదీ వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉంటుందన్నారు. అప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఏలాంటి ధర్నాలు, నిరసనలు తెలుపకూడదని పేర్కొన్నారు. సెక్షన్ 144,188 అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల అధికారులు మోనిటరింగ్ చేస్తూ ఉంటారు. కాబట్టి ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు. ముందస్తు అనుమతి తప్పనిసరి,రాజకీయ పార్టీల నాయకులు సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ముందస్తు అనుమతి తప్పనిసరి పొందాలని ఎస్సై సాంబమూర్తి తెలిపారు. రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకుంటే ముందు దరఖాస్తు చేసుకున్న రాజకీయ పార్టీకి సమావేశాలకు అనుమతి ఇస్తామన్నారు. లేనియెడల సుమోటోగా కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. సెంట్రల్ ఆర్మ్ ఫోర్సు తో పట్టిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భం గా ఎస్సై తెలిపారు. 24 గంటల లోపు సంబంధిత విలువైన పత్రాలు చూపించి తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. పెళ్లిళ్లు, గృహ ప్రవేశాలకు నిర్వహించుకునె సామాన్య ప్రజలు నగదు తరలింపులో జాగ్రత్తలు వహించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు,కార్యకర్తలు సహకరించాలని గణపురం ఎస్సై మచ్చ సాంబమూర్తి కోరారు.

## మెదక్ జిల్లాను పోలింగ్‌లో మొదటి స్థానంలో ఉంచాలి



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** పోలింగ్ శాతం లో జిల్లాను ప్రథమ స్థానంలో చేర్చాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వీప్ అధ్వర్యంలో నిర్వహించిన ఓటరు అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ రాబోయే లోకసభ ఎన్నికల్లో పోలింగ్ శాతం లో జిల్లాను మొదటి స్థానం పొందేలా ప్రతి ఒక్కరు ఖచ్చితంగా ఓటు వేయాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఫారం 6 నింపి లేదా ఓటర్ హెల్ప్ లైన్ అప్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకొని ఉత్సాహంగా ఓటు వేసి జిల్లా లో మెరుగైన పోలింగ్ నమోదుకు కృషి చేసినందుకు అభినందించారు. ఈ కళాశాల లో అందరూ విద్యార్థులు ఓటరుగా నమోదు చేసుకునేలా ఏర్పాటు చేసిన ప్రిన్సిపాల్ హుస్సేన్ అభినందించారు. ఈ కార్యక్రమం లో జడ్పీ సీఈఓ ఎల్లయ్య ,డిడబ్ల్యుఓ బ్రహ్మాజీ, జిల్లా సైన్సు అధికారి రాజిరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ హుస్సేన్, ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజక వర్గంలోని రైతులకు అన్ని విధాలుగా భరోసాగా నిలుస్తా



**ప్రజాపక్షం/నిజాంపేట్ :** ఇటీవల మెదక్ నియోజక వర్గంలోని నిజాంపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో భారీ గాలులతో వడగండ్ల వాన కురిసిన విషయం విధితమే. ఈ విషయమై బుధవారం మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా॥ మైనంపల్లి రోహిత్ మెదక్ నియోజక వర్గం లోని నిజాంపేట మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ముఖ్యంగా వరి పంట తో పాటు మొక్కజొన్న పంట పూర్తి స్థాయిలో దెబ్బతిన్న విషయాన్ని రైతులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళారు. ఈ విషయమై తక్షణమే జిల్లా కలెక్టర్ తో పాటు వ్యవసాయ శాఖ అధికారులతో చర్చించి పంట నష్టపోయిన వివరాలను సేకరించాలని సూచించారు. ఇదిలా ఉండగా గురువారం హైద్రాబాద్ లోని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మరియు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావ్ తో మెదక్ నియోజక వర్గంలో జరిగిన పంట నష్ట వివరాలను వెళ్ళడించారు. ఈ విషయమై స్పందించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలనాగేశ్వర్ రావుల స్పందించి నష్టపోయిన రైతులకు ఎకరం పంటకు 15 వేల రూపాయల నష్టపరిహారం అందిస్తామని హామినిచ్చారని నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ తెలిపారు.

## ఊర చెరువు గండీ పుడ్చాలని మంత్రికి వినతి

**ప్రజాపక్షం/మల్హర్:** రుద్రారం ఊరు చెరువు గండి పూడ్చి మరమ్మతులు చెప్పటాలని రుద్రారం గ్రామ ఊర చెరువు ఆయకట్టు పట్టాదారులు రామినేని వెంకటేశ్వర రావు, రామినేని ఫణి రాజారావు, రామినేని ప్రభాకర్ రావు, రామినేని భయంకర రావు, విజయ రాజారావు తదితరులు గురువారం ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని కలిశారు. ఉర చెరువును పునరుద్ధరించాలని లేని యెడల శికం భూమి కబ్జాల గురయ్యే అవకాశం వుందని మంత్రికి వివరించారు. కొంతమంది వ్యక్తులు చెరువుపై కన్నేశారని సత్వరమే చెరువు కట్ట మరమత్తు పనులను మెదలుపెట్టాలని వారు కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి వచ్చే నెలలోనే చెరువు కట్ట మరంమత్తు పనులు ప్రారంభం చేపిస్తానని మాట ఇచ్చినట్లు తెలిపారు.

## బిజేపి గెలుపుతోనే దేశ అభివృద్ధి సాధ్యం...



**వెల్దుర్తి, ప్రజాపక్షం :** కేంద్రంలో బిజేపి పార్టీ గెలుపుతోనే దేశాభివృద్ధి సాధ్యమని మెదక్ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రమైన మాసాయిపేటలో మెదక్ పార్లమెంట్ స్థాయి ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తల సమావేశానికి హాజరైన ఆయన మాట్లాడారు. దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ దేశాన్ని, దేశ రక్షణను విస్మరించిందని, కేవలం కుంభకోణాలు చేస్తూ సంపాదనే లక్ష్యంగా తమ పాలలను కొనసాగించిందన్నారు. అందుకే వచ్చే ఎంపీ ఎన్నికల్లో బిజేపి పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు యాదగిరి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గుండుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

**ప్రజాపక్షం/ గార్ల :** మండల పరిదిలో అక్రమంగా గుండుంబా విక్రయిస్తున్న యువకుడిని గార్ల పోలీసులు పట్టుకున్నారు. లోక్ సభ ఎన్నికల సందర్భంగా స్థానిక పోలీసులు గురువారం నాడు మండల కేంద్రంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో, జీవంచిపల్లి లో పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ధరావత్ రాంబాబు గుడుంబా విక్రయిస్తుండగా అతని వద్ద నుండి 11 లీటర్ల నాటు సారాను పోలీసులు స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. రాంబాబు పై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ ఎన్ జీనత్ కుమార్ తెలిపారు.

## నాటు సారా విక్రయ కేంద్రాలపై ఎక్సైజ్ పోలీసుల దాడి

**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు గ్రామంలో నాటు సారా విక్రయ కేంద్రాలపై కాజీపేట ఎక్సైజ్ పోలీసులు దాడి చేసి గుడుంబా స్వాధీనం చేసుకున్నారు. కాజీపేట ఎక్సైజ్ సిఐ చంద్రమోహన్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించగా వడ్డెర కాలనీకి చెందిన రాజయ్య అనే వ్యక్తి నుంచి నాలుగు లీటర్ల నాటు సారా పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు. కాలనీలో కొందరు గుడుంబా వ్యాపారం చేస్తున్నారని త్వరలోనే వారిని పట్టుకుని కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నాటు సారా నియంత్రణలో భాగంగా వారం క్రితం గుడంబా అమ్ముతూ పట్టుబడ్డ గొల్లెన రజిత అనే మహిళను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐ తిరుపతి, ఖలీల్ కోటి, లాలయ్య, వీరమల్లు, రషీద్, అయూబ్, వెంకట్ నారాయణ పాల్గొన్నారు.

## నరేందర్‌రెడ్డిని కలిసిన మహ్మద్ అంకూస్

**ప్రజాపక్షం/ కాజీపేటః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని గురువారం తన కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకడు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మహ్మద్ అంకూస్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాజీపేట పట్టణ అభివృద్ధి పనులను ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ఆయనతో పాటు ఎన్ఎస్‌యూఐ సోషల్ మీడియా కో అర్డినేటర్ మహ్మద్ రహమతుల్లా ఉన్నారు.

## ఉత్తమ అవార్డులు అందుకున్న లయన్స్‌క్లబ్ ప్రతినిధులు



**ప్రజాపక్షం/రాయపర్తి :** సమాజసేవ చేసినందుకుగాను లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్ధన్నపేటకు ఉత్తమ అవార్డులు అందజేశారు. మండల కేంద్రానికి చెందిన లయన్స్‌క్లబ్ ఆఫ్ వర్ధన్నపేట అధ్యక్షులు రావుల అనిల్ కుమార్, కార్యదర్శి బుద్ధ సునిల్ కుమార్, కోశాధికారి మధులు ఉత్తమ అవార్డులను జిల్లా గవర్నర్ వెంకటేశ్వర్లు చేతుల మీదుగా అందుకున్నారు. జెడ్‌సి మందాటి సుదర్శన్ రెడ్డికి ఉత్తమ జోన్ చైర్మన్‌గా అవార్డు అందజేశారు.ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు రావుల అనిల్ మాట్లాడుతూ మాజీ గవర్నర్ ముచ్చ రాజిరెడ్డి, క్లబ్ సీనియర్ నాయకుల ఆశీస్సులతో అవార్డులు రావడం జరిగిందని అన్నారు.

## ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు అభినందనలు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు శ్రీఎర్రగట్టు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థాన ప్రధాన అర్చకుడు వేదాంతం పార్ధసారథి ఆచార్యులు గురువారం హన్మకొండలోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా పార్ధసారథి ఆచార్యులు మాట్లాడుతూ.. హోలీ పండుగ పురస్కరించుకొని హసన్‌పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టు గుట్ట ప్రాంతంలో ఉన్న వెంకటేశ్వరస్వామి జాతర ఉత్సవాలు హసన్‌పర్తి భీమారంకు చెందిన వారు సంయుక్తం నిర్వహించే ఎర్రగట్టు వెంకటేశ్వరస్వామి కల్యాణ మహోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుకు ఆహ్వాన పత్రికను అందచేశారు.

## త్వరలో కోర్టును ప్రారంభిస్తాం



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్:** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రానికి గత ప్రభుత్వం మంజూరు చేసిన జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కు సంబంధించిన ఎస్సీ బాలుర వసతి గృహం (బి) ని జనగామ జిల్లా జడ్జి రవీందర్ శర్మ గురువారం పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా త్వరలో కోర్టును ప్రారంభిస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలోఆర్డీవో డివిస్ వెంకన్న, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబర్స్ బుస్స జనార్ధన్, భైరపాక జయకర్, స్టేషన్ ఘనపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కనకం రమేష్, సభ్యులు పిల్లి కార్తీక్ గద్దె అనిల్, గుర్రం బాబు, నీరటి కార్తీక్,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్‌తో మెరుగైన ఫలితాలు




**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ అనే పద్ధతుల ద్వారా మోకాళ్ల అరుగుదల వల్ల వచ్చే నొప్పులను పూర్తిగా తొలగిస్తూ మంచి ఫలితాలు సాధిస్తున్నామని సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ కీ హోల్ సర్జన్ డాక్టర్ సునీల్ దాచేపల్లి అన్నారు. గురువారం హనుమకొండ అశోక్ హోటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేవంలో డాక్టర్ సునీల్ మాట్లాడుతూ తను గాంధీ మెడికల్ కళాశాలలో చదువు అభ్యసించిన తర్వాత పది సంవత్సరాలు లండన్‌లో అత్యాధునిక పద్ధతుల ద్వారా ట్రైనింగ్ పొందడం జరిగిందని 2014లో భారతదేశానికి తిరిగి వచ్చిన లండన్‌లో అభ్యసించిన అత్యాధునిక పద్ధతులను ఇప్పుడు అమలు చేస్తూ 400 రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జరీలు చేయడం జరిగిందన్నారు. చాలామంది శస్త్ర చికిత్సకు భయపడి ఇంజక్షన్లు మాత్రమే వేసుకుంటారని ఇంజక్షన్లతో పూర్తిగా నయం కాదని తెలిపారు. మొదటి రెండు స్టేజిలో ఇంజక్షన్ పనిచేస్తుందని, మూడో స్టేజీలో పెయిన్ కిల్లర్ లేకుండ మందులుతో నిడిపిస్తారని, నాలుగో స్టేజీలో మాత్రం తప్పకుండా ఆపరేషన్ చేయాల్సిందేనని తెలిపారు. వందలో తొంభై తొమ్మిది మంది కాల్షియం టాబ్లెట్లు వాడాలని సూచించారు. తక్కువ ఖర్చులో అత్యధునిక సర్జరీని సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్ జాయింట్ రీప్లేస్‌మెంట్ చేయించుకున్న పేషెంట్లు మనమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ రవిచంద్రను అభినందించిన రాజ్యసభ చైర్మన్ ధనఖడ్




**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రకు ఉప రాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధనఖడ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. శాసనసభ్యులు మీ సేవల పట్ల మరింత నమ్మకం కలిగి, విశ్వాసం వ్యక్తం చేస్తూ రాజ్యసభకు తిరిగి ఎన్నుకున్నారని తన సందేశంలో చైర్మన్ పేర్కొన్నారు. రాజ్యసభకు తిరిగి ఎన్నికైన తర్వాత ఎంపీ రవిచంద్ర చైర్మన్ ధనఖడ్ ను బుధవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రవిచంద్రతో చైర్మన్ మాట్లాడుతూ, ఈ ప్రజాస్వామ్య దేవాలయం(పార్లమెంట్)లో అర్ధవంతమైన, ఆరోగ్యకరమైన చర్చలు జరిపేందుకు మీ అనుభవం చాలా అవసరం అని పేర్కొన్నారు. మీ సమయస్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమర్ధత, వ్యక్తీకరణ పార్లమెంట్ ఔన్నత్యాన్ని మరింత పెంచగలవు అంటూ మీతో కలిసి పని చేయడానికి తాను ఎదురుచూస్తున్నానని వద్దిరాజుతో చైర్మన్ ధనఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర తనకు శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్ జగదీప్ ధనఖర్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

## పార్టీ అభివృద్ధికి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పనిచేయాలి



**ప్రజాపక్షం/పాలకుర్తి:** కాంగ్రెస్‌పార్టీ అభివృద్ధికి యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుని వలె పనిచేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు యూత్ కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశానికి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల ఇంచార్జి తిరుపతిరెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హరీష్‌లు హాజరయ్యారు. ఈ ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ ఇంచార్జి ఝాన్సి రాజేందర్‌రెడ్డిలు నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. వచ్చే ఎంపీ ఎన్నికల్లో ప్రతి యువజన నాయకుడు ముందుండి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గోనె మహేందర్‌రెడ్డి, నాయకులు బక్క రాజు, భాస్కర్, కమ్మగాని శ్రావణ్, బత్తిని అశోక్, వేణు, అనిల్, కమ్మగాని శోభన్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న పదవ తరగతి పరీక్షలు



**ప్రజాపక్షం/జనగామ టౌన్:** పదవ తరగతి పరీక్షలలో మూడవ రోజు మొత్తం ఏడు మంది గైర్హాజరయ్యారని డీఈవో రాము తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తృతీయ బాషా (ఆంగ్ల) పరీక్షలో జిల్లాలో రెగ్యులర్ విద్యార్థులు 6698 మంది విద్యార్థులకు గాను 6691 మంది హాజరయ్యారని, 7 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని 99.90 శాతం హాజరుశాతం నమోదైందని పరీక్ష ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పల్లగుట్ట ఎక్స్‌రోడ్, స్టేషన్‌ఘనపూర్ పరీక్షకేంద్రాన్ని, జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ జనగామ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, తదితరులు పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. ప్రత్యేక తనిఖీ బృందాలు 14 పరీక్ష కేంద్రాలను సందర్శించడం జరిగిందన్నారు. డీఈవో 7 కేంద్రాలను సందర్శించడం జరిగిందని తెలిపారు. డీఈవో వెంట ప్రభుత్వ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ రవి కుమార్ ఉన్నారు.

## సరిహద్దు ప్రాంతాల్లో పోలీసుల హై అలెర్ట్



**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహారాష్ట్ర లోని గడ్చిరోలి జిల్లాలోని అటవీ ప్రాంతంలో మంగళవారం తెల్లవారు జామున జరిగిన పోలీసుల ఎదురుకాల్పుల ఘటనలో తెలంగాణకు చెందిన నలుగురు అగ్ర మావోయిస్టు నేతలు మృతి చెందిన నేపథ్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం అంతర్ రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద కాళేశ్వరం ఎస్ఐ భవానీ సేన్ ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. గోదావరి తీర ప్రాంతంలోని సరిహద్దు అటవీ గ్రామాల్లో పోలీసులు డేగ కన్ను ప్రదర్శించి, గోదావరి ఫెర్రీ పాయింట్ల వద్ద పోలీసుల నిఘా తీవ్రతరం చేశారు. మావోల ఉనికి కోసం జిల్లాలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు యంత్రాంగం పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టారు.

## ముగ్గురిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక, మొరం తరలిస్తే చర్యలు తప్పవని బచ్చన్నపేట ఎస్ఐ కంకల సతీష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండలంలోని కొన్నె గ్రామంలో ఎలాంటి అనుమతులు లేకుండా మొరం తరలిస్తున్న క్రమంలో పక్కా సమాచారం మేరకు పెట్రోలింగ్‌లో భాగంగా వెళ్తున్న క్రమంలో మొరం ట్రాక్టర్లను, మట్టి తోడే జేసీబీని అదుపులోకి తీసుకొని జేసీబీ ఓనర్ వేముల లక్ష్మణ్‌గౌడ్‌తోపాటు ఇద్దరు ట్రాక్టర్ డ్రైవర్లు చెరుకు కృష్ణారెడ్డి, పసుల గురులింగంలపై కేసు నమోదుచేసినట్లు తెలిపారు. ఇకపై ప్రభుత్వ అనుమతి తీసుకోకుండా మొరం, ఇసుక, కలప తరలిస్తే కేసులు తప్పవని హెచ్చరించారు.

## వ్యక్తిపై కేసు నమోదు



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** తన తండ్రి మృతికి కారణానికి లైన్మెన్ కారణమంటూ ఓ వ్యక్తి ఫిర్యాదు చేయగా అతనిపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ దూదిమెట్ల నరేష్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వెల్ది గ్రామంలో బుధవారం అదే గ్రామానికి చెందిన బర్మరవి ట్రాన్స్‌ఫార్మర్‌పై విద్యుత్ మరమ్మత్తులు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్‌షాక్ తగిలి కిందపడ్డాడు. దీంతో స్థానికులు గుర్తించి ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. బర్మ రవిని లైన్మెన్ నరసయ్య బలవంతంగా ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కించి మృతికి కారణమయ్యాడు కనుక లైన్మెన్‌పై కేసు నమోదుచేసి తనకు న్యాయం చేయాలని బర్మ గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన ఆర్డీవో వెంకన్న

**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్:** జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ పరిధిలోని పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న బాలికల ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ పరీక్షా కేంద్రాలను స్థానిక ఆర్డీవో డి.ఎస్ వెంకన్న గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో వసతులను, పరీక్షల నిర్వహణ తీరును ఆయన పరిశీలించారు. పరీక్షలు మంచిగా రాసి అత్యధిక ఉత్తీర్ణత శాతాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి కొమురయ్య,ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర హ్యాండ్ బాల్ టీం కోచ్‌గా పర్వతాల కుమారస్వామి



**ప్రజాపక్షం/ఏటూరునాగారం:** ఏటూర్ నాగారం కేంద్రానికి చెందిన పర్వతాల కుమారస్వామి ఈనెల 23 నుండి 27 వ తేదీ వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రంలో జరుగుతున్న 45వ జాతీయ హ్యాండ్ బాల్ జూనియర్ బాలుర ఛాంపియన్షిప్ పోటీలలో తెలంగాణ హ్యాండ్ బాల్ జూనియర్ బాలుర టీం పాల్గొనడం జరుగుతుందని ఈ టీం కోచ్ గా పర్వతాల కుమారస్వామి నియమించినట్టు తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్యామల పవన్ కుమార్ (ఇండియా జాయింట్ సెక్రెటరీ) ఒక ప్రకటనలో తెలిపారు. టీం కోచ్ గా ఎంపిక అయినా పర్వతాల కుమారస్వామిని తెలంగాణ హ్యాండ్ బాల్ రెఫరీ బోర్డు చైర్మన్ కే ఇంద్రసేనారెడ్డి, హ్యాండ్ ఫ్యామిలీ మెంబర్, ములుగు జిల్లా పెద్దలు అభినందనలు తెలియజేయడం జరిగింది.